quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487


# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

మల్కాజిగిరి సంపుటి : 2 సంచిక 171 సోమవారం 24 ఫిబ్రవరి 2025 వెల రూ: 3.00 పేజీలు: 8

# కానరాని జాడ!

## సొరంగంలో ఇంకా దొరకని 8మంది ఆచూకీ



### కొనసాగుతున్న ఆపరేషన్ టన్నెల్

### పర్యవేక్షిస్తున్న మంత్రులు జూపల్లి, ఉత్తమ్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే న్యూస్):**
శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ మార్గంలో చిక్కుకున్న 8మంది ఆచూకీ ఇంకా దొరకలేదు. వారి కోసం 'ఆపరేషన్ టన్నెల్' కొనసాగుతోంది. టన్నెల్‌లో బురద, నీటితో ప్రమాదస్థలికి చేరుకోవడంలో ప్రతికూలతలు ఎదురవుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలి ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు చిక్కుకున్నారు. వీరిని రక్షించేందుకు 24 మందితో కూడిన ఆర్మీ, 130 మంది ఎన్డీఆర్ఎఫ్, 120 మందితో కూడిన ఎస్డీఆర్ఎఫ్, 24 మందితో కూడిన హైడ్రా, 24 మంది సింగరేణి కాలరీస్ రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. హైకెపాసిటీ పంపింగ్ సెట్లు, క్రేన్లు, బుల్డోజర్లతో సికింద్రాబాద్ బైసన్ డివిజన్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ విభాగం సహాయక చర్యల్లో పాలుపంచుకుంటోంది నావికా దళం సైతం సహాయక చర్యల్లో పాల్గొననుంది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.



# పూనకాలు లోడింగ్!

### పాకిస్తాన్ పై సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ

### దాయాది జట్టును చిత్తు చేసిన టీమిండియా

### ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా రెండో విజయం

**దుబాయ్, ఫిబ్రవరి 23:**
దాయాది పాకిస్థన్ జట్టుపై ఆడాలంటే భారత్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీకి పూనకాలు లోడింగ్ అవుతాయి. మిగతా ఆటగాళ్లు ఎవరు ఆడినా ఆడకున్నా కోహ్లీ మాత్రం రెచ్చిపోయి ఆడుతాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా అందరూ ఊహించినట్లుగానే గతంలో మాదిరిగా తన సత్తా చాటారు. 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్‌కు భారీ విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. టాస్ గెలుచుకుని తొలుత బ్యాటింగ్ చేసిన పాక్, 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ టార్గెట్‌ను టీమ్‌ఇండియా 42.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లీ 111 బంతుల్లో 100 పరుగులు చేసి శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. కాగా కెరీర్‌లో తనకు 51వ సెంచరీ కావడం విశేషం. శ్రేయస్ అయ్యర్ 67 బంతుల్లో 56 పరుగులు, శుభ్‌మన్ గిల్ 52 బంతుల్లో 46 పరుగులతో రాణించారు. రోహిత్ శర్మ 15 బంతుల్లో 20 పరుగులు చేసి ఓపెనింగ్‌లో దూకుడు ప్రదర్శించాడు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్, ఖుల్‌దిష్ షా ఒక్కో వికెట్ చొప్పున పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయ్యింది. సౌద్ షకీల్ 62 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించగా, కెప్టెన్ రిజ్వాన్ 46 పరుగులు రాణించాడు. చివర్లో కుష్‌దిల్ షా 38 పరుగులు చేశాడు. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3, హార్దిక్ పాండ్య 2, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణాలు ఒక్కో వికెట్ చొప్పున పడగొట్టారు.



### ఆరోగ్యంపై

# దృష్టి పెట్టండి

### మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:**
అందరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటినుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. దీనికోసం ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని.. వంట నూనె కొనుగోలు చేసే సమయంలో 10 శాతం తక్కువగా కొనుగోలు చేయాలని మోదీ సూచించారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 119వ ఎపిసోడ్‌లో.. ప్రధాని మోదీ ఊబకాయం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.. ఈ సందర్భంగా ఒక పరిశోధనను ఉదహరించారు.. నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కేసులు రెట్టింపు అయ్యాయని అన్నారు. "పిల్లలలో ఊబకాయం సమస్య నాలుగు రెట్లు పెరగడం మరింత ఆందోళన కలిగించే విషయం" అని ఆయన అన్నారు. డబ్ల్యూహెచ్‌వో డేటా ప్రకారం, 2022లో, ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని.. వివరించారు. ఈ క్రమంలో ప్రతి నెలా ఆహారంలో 10 శాతం తక్కువ నూనెను ఉపయోగించాలని సూచించారు. ఇది సవాలుగా తీసుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా.. వారు మరో 10 మందికి ఇలాంటి సవాలు విసరగలరంటూ పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో

### మహాకుంభాభిషేక సంప్రోక్షణలో పాల్గొన్న సీఎం రేవంత్ దంపతులు

# స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే న్యూస్):**
భక్తుల కొంగు బంగారం యాదగిరి గుట్ట బంగారు కొండగా సువర్ణశోభతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దివ్య సువర్ణ రాజగోపురాన్ని లక్ష్మీ నారాసింహుడికి అంకితం చేశారు. యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌తో కలిసి సంప్రోక్షణ కార్యక్రమంలో సీఎం పాలుపంచుకున్నారు. 108 కలాశాల్లో 40 జీవ నదుల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో సంప్రోక్షణ చేశారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్ఠించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.

ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్షి , గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 24 ఫిబ్రవరి 2025
quicktodaynews.com


# కొనసాగుతున్న సహాయక చర్యలు

## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలోక్షత గాత్రులకు వైద్య చికిత్సలు.. పలువురి పరామర్శలు

## సంఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు

## ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి సొరంగం లోనికి వెళ్లిన మంత్రి జూపల్లి



**అచ్చంపేట, ఫిబ్రవరి23,(క్విక్ టు డే న్యూస్):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ క వర్గం లోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలోసహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలు లోపలికి వెళ్లి శత విధాలా ప్రయత్నిస్తున్నారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయకచర్యలను పర్యవేక్షిస్తూఅధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్ లో సొరంగంలోకి వెళ్లారు.సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి,నీరుచేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలుశ్రమిస్తున్నాయని మంత్రి జూపల్లి. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ (TBM) వరకూ సహాయక బృందాలుచేరుకున్నాయని,కార్మికులను రక్షిస్తామని అందుకే శత విధాలా ప్రయత్నిస్తున్నా మని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.







### ప్రమాదంపై ఉన్నత స్థాయి

## అధికారులసమీక్ష



### సొరంగం లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకు రావాలని తెల్లవార్లూ శ్రమించిన రెస్క్యూ టీం

**అచ్చంపేట,ఫిబ్రవరి23 (క్విక్ టు డే న్యూస్ ):**
నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్దశ్రీశైలంఎడమగట్టు సొరంగం కాలువ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు ఎంపీ డాక్టర్ మల్లురవి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం జయప్రకాశ్, రాబిన్ కంపెనీ ప్రతినిధులు అధికారులతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేలు రాత్రి తెల్లవారుజాము వరకు సహాయ చర్యలను పర్యవేక్షించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఎఫ్ బృందాలు శనివారం రాత్రి సొరంగంలో పరిస్థితిని అంచనా వేసేందుకు జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ ఆధ్వర్యంలో సొరంగంలోకి వెళ్లారు. ఇంకా ముందుకు వెళ్లడం సాధ్యం కావట్లేదు. ఎస్ఎల్బీసీ సొరంగంలో 14 కిలోమీటర్ల వద్ద జరిగిన ప్రమాద ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు సాంకేతిక నిపుణులతో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు శనివారం రాత్రి 10 గంటల తర్వాత ఎస్ఎల్బీసీ టెన్నెల్ లో ఉన్న పరిస్థితిని అంచనా వేసేందుకు ఎస్డీఆర్ఎఫ్ బృందం వెళ్లి పరిస్థితిని అంచనా వేసింది. ఎస్డీఆర్ఎఫ్ బృందం ఆదివారం తెల్లవారుజాము వరకు సొరంగంలో 13వ కిలోమీటర్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి ముందుకు వెళ్లాలంటే అప్పటికే పెద్ద మొత్తంలో నీరు, బురద వచ్చి చేరడంతో ముందుకు వెళ్లేందుకు ఏమాత్రం వీలు కాకపోవడంతో చేసేదేమీ లేక ఎస్డీఆర్ఎఫ్ బృందం తిరిగి వచ్చినట్లు సమాచారం. తిరిగి ఆదివారం ఉదయం మరోసారి జాతీయ విపత్తు బృందాలు లోపలికి వెళ్లేందుకు అధికారులు సమాలోచన చేస్తున్నారు. క్షతగాత్రుల వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**నేడు మరింత ముమ్మరం..**

సొరంగంలో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా కాపాడేందుకు ఆదివారం సహాయక చర్యలను ముమ్మరం చేయాలంటూ ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ (NDRF, SDRF)అధికారులకు ఆదేశించారు. సొరంగం లోపల చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సుమారు కిలోమీటర్ మేర నీరు, మట్టి పేరుకుపోయినట్లు అధికారులు ఒక అంచనాకు వస్తున్నారు. ఆ పరిస్థితిని అధిగమించేందుకు తీసుకోవలసిన తక్షణ సహాయ చర్యల పై అధ్యయనం చేస్తున్నారు. ఇక్కడ పరిస్థితులను పూర్తిస్థాయిలో సమీక్షిస్తూ సహాయక చర్యలు మరింత ముమ్మరం చేసేందుకు ఆదివారం మరోసారి మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు ఎస్ఎల్బీసీ వద్దకు చేరుకోనున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్. సంతోష్ తో పాటు ఇతర అధికార యంత్రాంగం అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 24 ఫిబ్రవరి 2025 quicktodaynews.com





## ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి

**తొర్రూరు, ఫిబ్రవరి 23(క్విక్ టుడే న్యూస్):**

ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. తాను గెలిస్తే ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణిని కౌన్సిల్‌లో బలంగా వినిపించగలనని, పోరాడగలనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఓట్లతో ఎమ్మెల్సీగా గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనానని, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ సేవకుడిగా తనను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, నాయకులు వంగాల వెంకట్ రెడ్డి, పాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

### పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్


**తొర్రూరు, ఫిబ్రవరి 23(క్విక్ టుడే న్యూస్):**

సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్ అన్నారు. తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభ వనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ... రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు.



రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.








# రియల్ ఎస్టేట్‌లో నమ్మకానికి ప్రతీక వీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్

### పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

### మేడిపల్లిలో నూతన కార్యాలయం ప్రారంభం

**పీర్జాదిగూడ, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే న్యూస్):**

రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకానికి ప్రతీకగా వీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ నిలుస్తోందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్లు వరుణ్ కు మార్, రాజు నాయక్ లు గత 16 ఏళ్లుగా అంచెలంచెలుగా ఎదిగి సొంతంగా ప్రాజెక్టులు రూపొందించే స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. నమ్మకంగా పెట్టిన పెట్టుబడికి లాభాలు వచ్చే






విధంగా వినియోగదారులను ఆకట్టుకుంటున్నారని తెలిపారు. ఆదివారం మేడిపల్లిలోని కెనరానగర్‌లో నారాయణ సిల్క్స్ వెనుక నూతన ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ కుమార్, రాజు నాయక్‌లు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం లో 16 సంవత్సరాల అనుభవం కలిగి ప్రజలకు మరింత చేరువగా రేరా అప్రూవల్ తో హెచ్ ఎండీఏ లేఅవుట్‌లు చేస్తున్నట్లు తెలిపారు. వీ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో విల్లా ప్రాజెక్టులను కూడా తీసుకొచ్చినట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డుకి, బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి అత్యంత సమీపంలో సామాన్యులకు అందుబాటు ధరలలో ఉన్నాయని తెలిపారు. ఇందులో 100 చ.గజాల నుంచి 600 చ.గజాల వరకు ప్లాట్లు ఉన్నాయని చెప్పారు. 100 శాతం బ్యాంకు లోన్స్, సులుభ వాయిదాల తో ఈ ప్లాట్లు మీ సొంతం చేసుకోవచ్చు నని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఆక్రమణ చెరలో దేవాలయ భూములు

### కోట్లు విలువ చేసే భూములకు పట్టాలు

### కదలని దేవాదాయ శాఖ అధికారులు

**నల్లగొండ, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే న్యూస్):**

జిల్లాలో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా దేవాలయ భూములపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్స వాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం



పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముం టున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్ర మించుకున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉండ్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుతేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. అయితే వరుసగా విమర్శలు రావడంతో దేవాదాయ శాఖ ఇప్పుడిప్పుడే మేల్కొంటుంది. కబ్జాకు గురైన భూములను సంరక్షించు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దేవాలయాల సమీపంలో భూముల సర్వే నెంబర్లు బోర్డులపై రాసే కార్యక్రమం కొనసాగుతుంది. అక్రమించుకున్న వారు భూములను ఇవ్వకుంటే ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టుల్లో కేసులు నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు.

శివకుమార్ కు డాక్టరేట్ రావడం గ

శివకుమార్ కు డాక్టరేట్ రావడం గ

శివకుమార్ కు డాక్టరేట్ రావడం గ